క్లుప్తంగా

ఉపాధి హామీ పనుల తనిఖీ



కోడేరు: మండలంలోని సింగాయిపల్లిలో చేపట్టిన ఉపాధి హామీ పనులను ఏపీఓ నాగరాజు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఉన్న చిన్న, సన్నకారు రైతులు ఉపాధి పనులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కూలీలు కొలతల ప్రకారం పనులు చేసి దినసరి వేతనం రూ.300లు పొందాలన్నారు. కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ రాములు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతి



వెల్దండ: మండలంలోని నారాయణపూర్‌తండా సమీపంలో సర్వే నంబర్ 302లో బొక్కల కంపెనీ నిర్మాణ పనులను నిలిపివేయాలని కోరుతూ మంగళవారం తహసీల్దార్ కార్తీక్ కుమార్‌కు గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎలాంటి అనుమతులు లేకుండా బొక్కల కంపెనీ ఏర్పాటు చేయడంతో పంటపొలాలు దెబ్బతింటాయని వివరించారు. తాగునీరు కలుషితమవుతుందన్నారు. తుంకిబండతండా, నారాయణపూర్‌తండా, పల్గుతండా, శంకర్‌కొండతండా ప్రజలు, రైతులు ఇబ్బందులకు గురవుతారని పేర్కొన్నారు. విచారణ చేసి న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గోపాల్‌నాయక్, పాండు, కిషన్, గ్రామస్తులు ఉన్నారు.

మట్టి తరలించే వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి

కోడేరు: అక్రమంగా మట్టి తరలించే వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని బీజేపీ మండల అధ్యక్షుడు లింగస్‌గౌడ్ డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆరు నెలల నుంచి మండలంలో అక్రమంగా మట్టి తరలిస్తున్నారన్నారు. గుట్టలు ఖాళీ అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అక్రమంగా గుట్టలను తవ్వుతున్నా సంబంధిత అధికారులు ఏ చేస్తున్నారని ప్రశ్నించారు. మట్టి తరలింపును అడ్డుకోకపోతే బీజేపీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు.

పేదలకు అండగా ఉంటాం



తిమ్మాజిపేట: పేద, బడుగు, బలహీన వర్గాలకు సీపీఐ అండగా ఉంటుందని ఆ పార్టీ మండల కార్యదర్శి ఖాజామైనోద్దీన్ అన్నారు. మండలంలోని మారేపల్లిలో మంగళవారం నిర్వహించిన గ్రామ మహాసభకు ఆయన హాజరై మాట్లాడారు. ప్రజా సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఆరోపించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి సీపీఐ నిరంతర పోరాటం చేస్తుందన్నారు. కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు శివశంకర్, అధ్యక్షుడు యాదయ్య, ఆంజనేయులు, రాములు, గోపాల్, చిన్నకృష్ణయ్య, అనంతయ్య తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

నాగర్‌కర్నూల్ క్రైం: మహిళా మృతిపై మంగళవారం కేసు నమోదైంది. ఎస్‌ఐ గోవర్ధన్ తెలిపిన వివరాల ప్రకారం జిల్లా కేంద్రంలోని రాంనగర్‌కాలనీకి చెందిన శ్యామల(45)కూలీ పని చేసుకుంటూ జీవిస్తోంది. ఈ నెల 17న ఇంట్లో మహిళా అచేతనస్థితిలో పడి ఉండటంతో స్థానికులు గమనించి జిల్లా కేంద్రంలోని జనరల్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతిచెందింది. కూతురు పల్లవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

సీఎం సభ విజయవంతంపై హర్షం

మన్ననూర్: మాచారంలో నిర్వహించిన సీఎం రేవంత్‌రెడ్డి సభ విజయవంతం కావడంపై కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి, మాచారం గ్రామస్తుడు కోరె రేణయ్య హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం స్థానిక విలేకరులతో వారు మాట్లాడుతూ ఆదివాసి చెంచుల అభివృద్ధి కోసం ఇందిర సౌర గిరి జల వికాసం పథకం దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. సహకరించిన నాయకులకు, కార్యకర్తలకు వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఇంకెన్నాళ్లీ ఎదురుచూపులు?

- తూతూ మంత్రంగా మినీలిఫ్ట్ కోసం సర్వేలు
- సాగు భూములు బీడుగా మారిని వైనం



సర్వే నిర్వహిస్తున్న అధికారులు(ఫైల్)



నిరుపయోగంగా యంగంపల్లి తండా లిఫ్ట్



యంగంపల్లి, మల్లేశ్వరంలలో బీడు భూములు

పెంట్లవెల్లి: మండలంలో మినీలిఫ్ట్ కోసం రైతన్నలకు ఎదురుచూపులు తప్పడం లేదు. నాయకులు హామీలకే పరిమితం అవుతున్నారే తప్పా ఆచరణలో విరుద్ధంగా ఉంది. మండలంలోని యంగంపల్లితండా, మల్లేశ్వరం, మేముకల్, పెంట్లవెల్లి గ్రామాలకు సాగునీరు లేక పంటలు పండించేందుకు అవస్థలు పడుతున్నారు. దాదాపుగా మండలంలో 1000 ఎకరాల వరకు భూములు బీడుగా మారాయి. ఈ గ్రామాల చుట్టూ కృష్ణానది ఆనుకొని ఉన్న వ్యవసాయానికి మాత్రం సాగునీరు అందకపోవడం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ప్రతిసారి ఎన్నికల ముందు నాయకులు వచ్చి మినీలిఫ్టులు, ఇరిగేషన్‌లు మంజూరు చేయిస్తామని మాయమాటలు చెప్పి మోసం చేస్తున్నారే తప్పా ఆచరణ అమలు చేయడం లేదని విమర్శలు వినిపిస్తున్నారు. గత ప్రభుత్వం లిఫ్ట్ కోసం రూ.30 కోట్లు కేటాయించింది. కాని అది మున్నాళ్ళ ముచ్చటగానే మారింది. అధికారులు రావడం సర్వేలు చేయడం పరిపాటిగా మారిందని రైతులు వాపోయారు. 40 ఏళ్ల కిందట కూడ రూ.లక్షల వ్యయంతో యంగంపల్లి తండా, మేముకల్, మాధవస్వామినగర్ గ్రామాలకు అప్పట్లో మినీ లిఫ్ట్ ఎత్తిపోతల పథకాలను మంజూరు చేయించి సగం పనులు పూర్తి చేశారు. కాని అది కూడ పూర్తిగా చేయకపోవడంతో నిధులు వృథా అయ్యాయి. ఇప్పటికైనా నాయకులు ప్రత్యేక దృష్టి పెట్టి వందల ఎకరాలు ఉన్న ఈ భూములకు సాగునీరు అందించాలని రైతులు కోరుతున్నారు.

బీడు భూములుగానే ఉన్నాయి



40 ఏళ్ల నుంచి బీడు భూములుగానే ఉన్నాయి. పక్కనే కృష్ణానది ఉన్న నీరు ఉపయోగపడకపోవడం బాధాకరం. భూములు ఉన్నాయి కాని వ్యవసాయ రంగానికి పనికి రావడం లేదు. నాయకులు, అధికారులు శ్రద్ధ వహించి న్యాయం చేయాలి.

– రామకృష్ణ యంగంపల్లి తండా

ప్రతిపాదనలు పంపాం

భూములకు సర్వే నిర్వహించి గతంలో ఇరిగేషన్ అధికారులకు, కలెక్టర్‌కు ప్రతిపాదనలు పంపించాం. రైతుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నాం. భూములకు సాగునీరు అందించేందుకు కృషి చేస్తాం.

– అశోక్, ఇరిగేషన్ ఏఈ

రాజీమార్గంతో సమస్యలు పరిష్కారం

కొల్లాపూర్: వచ్చే నెల 14న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌పై మంగళవారం పట్టణంలోని జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో సన్నాహక సమావేశం నిర్వహించారు. పోలీసు అధికారులు, న్యాయవాదులు, బ్యాంకు అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంఆ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి నసీం సుల్తానా, మండల న్యాయ సేవాధికార సంఘం అధ్యక్షురాలు మెజిస్ట్రేట్ ఉపనిషధ్వని మాట్లాడారు. ఆయా స్టేషన్ల పరిధిలో ఉన్న కేసులను రాజీమార్గంలో పరిష్కరించేందుకు పోలీసు అధికారులు చొరవ చూపాలని సూచించారు. సమావేశంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పోతుల నాగరాజు, లోక్ అదాలత్ సభ్యులు ఆర్.కురుమూర్తి, మోహన్‌లాల్, న్యాయవాదులు భాస్కర్‌రెడ్డి, నజీరోద్దీన్, నిరంజన్, రాజు, రామలక్ష్మమ్మ, మల్లయ్య, ముబీన్, ఏపీపీలు జుబేదా, శిరీష, లోక్‌అదాలత్ సిబ్బంది కేశవరెడ్డి, భోగా హరికృష్ణ తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న మెజిస్ట్రేట్ నసీం సుల్తానా

నర్సరీల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ



చారకొండలో నర్సరీని పరిశీలిస్తున్న ఎంపీడీఓ ఇసాక్ హుస్సేన్



వెల్దండ మండలం తిమ్మినోనిపల్లిలో..

చారకొండ: నర్సరీల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని ఎంపీడీఓ ఇసాక్ హుస్సేన్ అన్నారు. మండల కేంద్రంతో పాటు మర్రిపల్లిలో నర్సరీలను మంగళవారం ఆయన పరిశీలించారు. నర్సరీలో మొక్కల పెరుగుదల, వాటి సంరక్షణ చర్యలపై ఆరా తీశారు. అనంతరం గ్రామ పంచాయతీలో రికార్డులను తనిఖీ చేశారు. ఎంపీఓ వెంకటేష్, పంచాయతీ కార్యదర్శులు గణేష్, రవి శంకర్ తదితరులు ఉన్నారు.

మొక్కలను సిద్ధంగా ఉంచుకోవాలి

వెల్దండ: వచ్చే వర్షాకాలం నాటికి మొక్కలను సిద్ధంగా ఉంచాలని నర్సరీ నిర్వాహకులకు ఏపీఓ ఈశ్వర్‌జీ సూచించారు. మంగళవారం మండలంలోని తిమ్మినోనిపల్లిలో నర్సరీని ఆయన పరిశీలించారు. పండ్ల, పూల, అలంకరణ మొక్కలు అందుబాటులో ఉండే విధంగా చూడాలన్నారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో కార్యదర్శి అరుణ, సిబ్బంది తదితరులు ఉన్నారు.

నర్సరీల పరిశీలన

తాడూరు: మండల కేంద్రంతోపాటు ఆయా గ్రామాల్లో నాటిన మొక్కలతోపాటు నర్సరీలలో పెంచిన మొక్కలు ఎండకుండా చూడాలని ఏపీఓ చంద్రసిద్దార్థ పేర్కొన్నారు. మండల కేంద్రంతో పాటు ఇంద్రకల్, యాదిరెడ్డిపల్లి నర్సరీలను సందర్శించారు. నిర్వాహకులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు.

పంట మార్పిడితో అధిక దిగుబడి



తెలకపల్లి: పంట మార్పిడితో అధిక దిగుబడి సాధ్యమని వ్యవసాయ సిబ్బంది చరణ్‌తేజ, జోయల్, సాయికావ్య అన్నారు. మంగళవారం మండలంలోని ఆలేరులో పాలెం వ్యవసాయ కళాశాల ఆధ్వర్యంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు యూరియా వాడకం పూర్తిగా తగ్గించాలన్నారు. పొలం గట్లమీద కానుగ, సుబాబుల్, చెట్లను పెంచాలని సూచించారు. భూసార పరీక్షలు చేయించుకొని ఏ పంట వేయాలో తెలుసుకోవాలన్నారు. కార్యక్రమంలో హరినాథ్, అభినవ్, ప్రదీప్, మాజీ ఎంపీటీసీ, రమేష్‌రెడ్డి రైతులు తదితరులు పాల్గొన్నారు.

రైతులను మోసం చేసిన వారిని శిక్షించాలి

నాగర్‌కర్నూల్ రూరల్: అచ్చంపేట ప్రాంతానికి చెందిన 30 మంది రైతులను మోసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలని బీఎస్పీ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంతటి నాగన్న అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర ఈసీ మెంబర్ పృథ్వీరాజ్, అసెంబ్లీ ఇన్‌చార్జ్ కొత్తపల్లి కుమార్‌తో కలిసి ఆయన మాట్లాడారు. హైదరాబాద్‌కు చెందిన జగదీశ్వర్‌రెడ్డి, నరేందర్‌కుమార్, స్వప్న, కౌశిక్‌రెడ్డి, గణేష్‌రెడ్డిలకు 30 మంది రైతులు అవసరాల నిమిత్తం డబ్బులు తీసుకొని వారికి భూములను రిజిస్ట్రేషన్ చేశారన్నారు. డబ్బులు తిరిగి ఇచ్చినప్పుడు మళ్లీ రైతులకు భూములను రిజిస్ట్రేషన్ చేసేందుకు ఒప్పందం కుదిరిందని వివరించారు. గడువులోగా రైతులు డబ్బులు ఇచ్చినా భూములు తిరిగి రిజిస్ట్రేషన్ చేయకపోవడంతో ఆందోళన చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై ఎస్పీ గైక్వాడ్ రఘునందన్, జిల్లా కలెక్టర్ కార్యాలయం ఏఓ చంద్రశేఖర్‌లకు వినతి పత్రాలు ఇచ్చామని వివరించారు. మోహన్‌రెడ్డి, కల్యాణ్, మధు, రామకృష్ణ, బాలు, నాగులు, పరశరాములు ఉన్నారు.

దైవచింతన అలవర్చుకోవాలి

కల్వకుర్తి రూరల్: దైవచింతన అలవర్చుకోవాలని హైదరాబాద్ సీఎస్సీ కోర్టు సీనియర్ సూపరింటెండెంట్ అంజలికుమారి అన్నారు. మండలంలోని ఎల్లికట్టలో భజన కార్యక్రమాన్ని మంగళవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సామూహికంగా భగవంతుని స్మరించుకోవడం, భజనలు చేయడం మానసిక ప్రశాంతతో పాటు తాత్కాలిక సమస్యలు మర్చిపోతామన్నారు. మన సేవా సమితి సభ్యులను అభినందించారు. నారాయణస్వామి, రవిశంకర్, యాదిలాల్, వేణుగోపాల్, రవీందర్ రెడ్డి, వెంకటరెడ్డి, సందీప్, నాగిరెడ్డి పాల్గొన్నారు.



భజనపరులను సన్మానిస్తున్న అంజలి కుమారి

విధుల్లో నిర్లక్ష్యం వహించొద్దు

వెల్దండ: కార్యదర్శులు విధుల్లో నిర్లక్ష్యం వహించొద్దని ఇన్‌చార్జ్ ఎంపీడీఓ లక్ష్మణ్ కోరారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో కార్యదర్శులకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు తాగునీరు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, రాజీవ్ యువ వికాస పథకాలను అర్హులైన వారిని గుర్తించాలన్నారు. ఏపీఓ ఈశ్వర్‌జీ, ఆయా గ్రామాల కార్యదర్శులు తదితరులు ఉన్నారు.

సీఎం సహాయనిధి చెక్కు పంపిణీ



కల్వకుర్తి రూరల్: మండలంలోని యంగంపల్లి గ్రామానికి చెందిన మాడెం అఖిల్‌కు సీఎం సహాయ నిధి నుంచి రూ.16వేలు మంజూరయ్యాయి. ఈ మేరకు మంగళవారం మాజీ సర్పంచ్ ఎదిరే సత్యం లబ్ధిదారుడికి చెక్కు అందజేశారు. శ్రీకాంత్ రెడ్డి, కిరణ్, రాజు, రామస్వామి, కిషోర్ రెడ్డి, రవి, భీమయ్య, సాయిలు, పరశురాములు పాల్గొన్నారు.

ముగిసిన అండర్ -23 లీగ్ మ్యాచ్



కందనూలు: హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఏబీసీ క్రికెట్ మైదానంలో రెండు రోజుల పాటు జరిగిన అండర్– 23 విభాగంలో నిర్వహించిన లీగ్ మ్యాచ్‌లో నాగర్‌కర్నూల్ జిల్లా జట్టు వనపర్తి జట్టుపై 11 పరుగుల తేడాతో విజయం సాధించింది. నాగర్‌కర్నూల్ జట్టు క్రీడాకారుడు నిరంజన్‌కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ లభించింది. అండర్ 23 లీగ్ మ్యాచ్‌లో నాగర్‌కర్నూల్ ఇన్‌చార్జ్ సతీష్, కోచ్‌లు అభిజిత్, జయశంకర్, మహమ్మద్ మున్నాన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా కాల్వ



తాడూరు: మండల కేంద్రం నుంచి గుంతకోడూరు, మేడిపూర్ మీదుగా కల్వకుర్తి ప్రధాన రహదారిలో మండల కేంద్రం సమీపంలో తవ్విన కాల్వ ప్రమాదకరంగా మారింది. వాహనాలు అదుపు తప్పితే కాల్వలో పడాల్సిందే. ఆర్‌అండ్‌బీ అధికారులకు తెలిసినా పట్టించుకోవడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. గతేడాది కిందట ఆగమేఘాలపై కేఎల్‌ఐ నీటి కోసం రోడ పక్కన కాల్వ తవ్వారు. ఇప్పటికైనా అధికారులు పరిశీలించి కాల్వను మూసివేయాలని ఆయా గ్రామాల ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.

హక్కుల సాధన కోసం పోరాడుతాం

నాగర్‌కర్నూల్ రూరల్: కార్మికుల హక్కుల సాధన కోసం నిరంతరం పోరాడుతామని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పొదిలి రామయ్య అన్నారు. మంగళవారం స్థానిక అంబేడ్కర్ చౌరస్తాలో సీఐటీయూ ఆధ్వర్యంలో ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రామయ్య మాట్లాడుతూ కేంద్రం తీసుకొస్తున్న లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా కార్మిక వర్గాన్ని సంఘటితం చేసి దీర్ఘకాల ఉద్యమానికి సిద్ధం అవుదామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పర్వతాలు, జిల్లా నాయకులు మధు, వెంకటమ్మ, జయ, కృష్ణవేణి, సుగుణ పార్వతి, తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం, సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన

కొల్లాపూర్: కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై సీపీఎం, సీఐటీయూ నాయకులు వేర్వేరుగా నిరసనలు చేపట్టారు. పట్టణంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో సీపీఎం, అంబేడ్కర్ చౌరస్తాలో ఆశావర్కర్లు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్మిక వ్యతిరేక చట్టాలను నిరసిస్తూ జులై 9 వ తేదీన సార్వత్రిక సమ్మె చేపట్టనున్నట్లు వివరించారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఈశ్వర్, సీపీఎం మండల కార్యదర్శి శివవర్మ, పట్టణ కార్యదర్శి సలీం, తోపాటు ప్రజా సంఘాల నాయకులు ఉన్నారు.



కొల్లాపూర్‌లో నిరసన తెలుపుతున్న ఆశావర్కర్లు



బల్మూర్‌లో..

బల్మూరులో..

బల్మూర్: మండల కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ వైఖరిపై మంగళవారం సీఐటీయూ నాయకులు, గ్రామ పంచాయతీ కార్మికులు, ఆశా కార్యకర్తలు నిరసన తెలిపారు. సీఐటీయు జిల్లా కార్యదర్శి శంకర్, కొండయ్య, ఈశ్వరయ్య, శివ, కృష్ణయ్య, పర్వతాలు, సైకిలాబ్, తిరుపతమ్మ, లక్ష్మీదేవి, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

తప్పుడు ప్రకటనలు చేయడం సిగ్గుచేటు



మన్ననూర్: సీఎం రేవంత్ రెడ్డి సభ విజయవంతం కావడంతో బీఆర్‌ఎస్ మాజీ ఎమ్మెల్యే గువ్వల బాల్‌రాజ్ ఓర్వలేక తప్పుడు ప్రకటనలు చేయడం సిగ్గుచేటని మాజీ ఎంపీటీసీ దాసరి శ్రీనివాసులు అన్నారు. స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. చెంచుల అభివృద్ధి కోసం ప్రవేశపెట్టిన ఇందిర సౌర గిరి జల వికాసం పథకంతో ఎంతో దోహదం చేస్తుందన్నారు. చెంచుల జీవితాలతో చెలగాటం ఆడితే బీఆర్‌ఎస్ నాయకులకు తగిన బద్ధి చెప్తామని హెచ్చరించారు. చెంచులపై కేసులు పెట్టి జైళ్లకు పంపించిన ఘటన బీఆర్‌ఎస్‌కే దక్కుతుందని ఎద్దేవ చేశారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ పిట్టల సురేష్, నాయకులు సెవ్వ బాలు, రమణ గౌడ్, శివప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

కారు, బైక్ ఢీ: వ్యక్తికి తీవ్రగాయాలు

నాగర్‌కర్నూల్ క్రైం: కారు, ద్విచక్రవాహనం ఢీకొని వ్యక్తికి తీవ్రగాయాలైన ఘటన జిల్లా కేంద్రంలోని కొల్లాపూర్ క్రాస్‌రోడ్డు వద్ద మంగళవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం తెలకపల్లి మండలం గటురాయిపాకుల గ్రామానికి చెందిన చటమోని రాములు జిల్లా కేంద్రం నుంచి స్వగ్రామానికి ద్విచక్రవాహనంపై వెళ్తుండగా కొల్లాపూర్ క్రాస్‌రోడ్డు వద్ద కారు ఢీ కొనడంతో చటమోని రాములుకు తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం జనరల్ ఆస్పత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు వైద్యులు రెఫర్ చేశారు.

పోతిరెడ్డిపల్లిలో చోరీ

తిమ్మాజిపేట: మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామ సమీపంలో ఓ గెస్ట్ హౌస్‌లో వస్తువులు చోరీకి గురయ్యాయి. ఎస్‌ఐ హరిప్రసాద్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం గ్రామ సమీపంలో గుమ్మకొండ శ్రీధర్‌రెడ్డికి చెందిన ఓ గెస్ట్ హౌస్‌లో ఒక టీవీ, రెండు ఏసీలను గుర్తు తెలియని వ్యక్తులు సోమవారం అర్ధరాత్రి అపహరించుకుపోయారు. మరో గదిలోని రెండు ఏసీలను ధ్వంసం చేశారు. ఫిర్యాదు అందుకున్న పోలీసులు, క్లూస్ టీంతో వెళ్లి మంగళవారం సంఘటన స్థలాన్ని పరిశీలించారు. చోరికి గురైన వస్తువుల విలువ రూ.60 వేల వరకు ఉంటుందని బాధితుడు తెలిపారు.

వృద్ధులకు పండ్లు పంపిణీ



కల్వకుర్తి రూరల్: సినీ నటుడు జూనియర్ ఎన్టీఆర్ జన్మదినం సందర్భంగా మంగళవారం పట్టణంలోని వృద్ధాశ్రమంలో ఎన్టీఆర్ అభిమాన సంఘం ఆధ్వర్యంలో కేకు కట్ చేశారు. వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అభిమాన సంఘం నాయకులు డొక్క లింగం, శ్రీకాంత్ గౌడ్, గోపి యాదవ్, మహేష్, గణేష్, విష్ణు, కిషోర్, బాలరాజు, అల్లుడు కృష్ణ తదితరు పాల్గొన్నారు.

విశ్వశాంతి వృద్ధాశ్రమంలో..

కొల్లాపూర్: జూనియర్ ఎన్టీఆర్ జన్మదినం సందర్భంగా పట్టణంలోని విశ్వశాంతి వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో బాలకృష్ణ అభిమాన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బ్రహ్మానందరెడ్డి, జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు మల్లికార్జున్, నాయకులు గోవింద్‌గౌడ్, భాస్కర్, వినోద్‌రెడ్డి, కురుమయ్య, కార్తీక్, శివ తదితరులు ఉన్నారు.

నాయకుడికి పరామర్శ

కల్వకుర్తి రూరల్: మండలంలోని మార్చాలలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ ఉమ్మడి జిల్లా నాయకుడు మహమ్మద్ నిజాముద్దీన్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి కోలుకున్నారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్ గ్రామానికి చేరుకొని బాధితుడిని గ్రామంలో పరామర్శించారు. ఆయన వెంట మిడ్జిల్ మాజీ జెడ్పీటీసీ రబ్బాని, దస్తగిరి, గణేష్, గౌసుద్దీన్ తదితరులు ఉన్నారు.

23న రైతు సదస్సు

బల్మూర్: ఈ నెల 23న మండలంలోని తుమ్మెన్‌పేట రైతు వేదిక భవనంలో రైతు సదస్సు నిర్వహిస్తునట్లు ఏఓ కావేటి నరేష్ మంగళవారం ప్రకటనలో తెలిపారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వ విద్యాలయం, వ్యవసాయశాఖ సంయుక్త ఆధ్వర్యంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలులో భాగంగా 'సమయానికి ముందు సన్నాహకాలు–మెరుగైన దిగుబడులకు మార్గం' అనే అశాలపై అవగాహన కల్పిస్తారని పేర్కొన్నారు. రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

విద్యా సామర్థ్యాలను పెంచే విధంగా బోధించాలి

వెల్దండ: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ ఎంఈఓ చంద్రుడు మాట్లాడుతూ విద్యార్థులకు అభ్యసన సామర్థ్యాలను పెంపొందించడంలో ఎదురవుతున్న అవరోధాలను అధిగమించేందుకు శిక్షణ అందిస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లా రిసోర్స్ పర్సన్స్ శ్రీనివాస్‌రెడ్డి, శోభన్‌బాబు, మండల రిసోర్స్ పర్సన్ రాఘవేందర్, రాజు, మౌనిక, శ్రీకాంత్, మల్లికార్జున్, శ్రీనివాసులు, విష్ణువర్ధన్, ఉపేందర్, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

లింగాలలో..

లింగాల: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ఎస్జీటీ ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులను మండల విద్యాధికారి బషీర్ అహ్మద్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఎమ్మార్సీ సిబ్బంది హరిలాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల శిక్షణ ప్రారంభం

తిమ్మాజిపేట: మండల కేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమాన్ని ఎంఈఓ సత్యనారాయణ శెట్టి ప్రారంభించారు. పలు అంశాలపై ఉపాధ్యాయులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. రిసోర్స్ పర్సన్లుగా సుధాకర్, సుధాకర్‌గౌడ్, రాగసుధ, విజయలక్ష్మి, ఎల్లయ్య, సీఆర్పీలు వెంకటయ్య, సురేష్, పరశురాం, ఆపరేటర్, పలువురు హెచ్‌ఎంలు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఉపాధ్యాయులకు శిక్షణ

కోడేరు: మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయంలో ఎల్‌ఎఫ్‌ఎల్, ఎస్జీజీ ఉపాధ్యాయులకు ఐదు రోజుల శిక్షణ శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంగళవారం ఎంఈఓ భాస్కర్‌శర్మ మాట్లాడుతూ ఉపాధ్యాయులు శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను విద్యార్థులకు శ్రద్ధగా బోధించాలన్నారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



తిమ్మాజిపేటలో ఉపాధ్యాయులకు సూచనలు ఇస్తున్న ఎంఈఓ సత్యనారాయణశెట్టి



పెద్దకొత్తపల్లిలో..

ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి

పెద్దకొత్తపల్లి: మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమం మండల విద్యాధికారి శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించారు. శిక్షణ తరగతులలో భాగంగా గణితం, ఆంగ్లం, తెలుగు ఉపాధ్యాయులకు ఆర్పీలు శిక్షణ ఇస్తారని ఎంఈఓ తెలిపారు.

అర్థమయ్యేవిధంగా బోధించాలి

కొల్లాపూర్: విద్యార్థులకు అర్థమయ్యే విధంగా పాఠాలు బోధించాలని ఎంఈఓ ఇమ్మానుయేల్ సూచించారు. పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఎఫ్ఎల్ఎన్ ప్రాథమిక స్థాయి శిక్షణా తరగతులు ఏర్పాటు చేశారు. ఐదు రోజుల పాటు శిక్షణ కొనసాగుతుందన్నారు. సమావేశంలో స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎంలు, ఎమ్మార్పీలు, ఎమ్మార్సీలు ఉన్నారు.